


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,9 జులై 2025

8 పేజీలు


### రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం ధ్యేయంగా

## కూటమి ప్రభుత్వం

**-రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పార్థసారధి**





**తుని, మేజర్‌న్యూస్ :** ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసుపార్థసారథి వెల్లడించారు. మంగళ వారం తుని నియోజకవర్గ కేంద్రం తుని పట్టణంలోని 11,12,13 వార్డులలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు యనమల దివ్యతో కలిసి పర్యటించారు.

ఈ పర్యటనలో ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇరువురు ప్రజలకు వివరించి ప్రభుత్వ పాలనపై వారి అభిప్రాయాలను అడిగితెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచిఅద్భుత స్పందనవస్తోందనీ..ఎలాంటి రాజకీయ జోక్యం, పైరవీలు, షరతులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతుండటంతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. సూపర్ సిక్స్ హామీలను ఆగస్టు నెలలోగా80-90%అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలా అరకొరగా కాకుండా తల్లికి వందనం పథకాల ద్వారా ఇంట్లో ఉన్న ప్రతీ బిడ్డకూ విద్యా సహాయం అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసి, పోలవరం, అమరావతి వంటి కీలక ప్రాజెక్టులను నిర్వీర్యం చేసారని, ఇపుడు అభివృద్ధిని

- తరువాయి 2లో..

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా

## అధికారులు చొరవ చూపాలి

**-జిల్లా అభివృద్ధి సమన్వయ,పర్యవేక్షణ సంఘం (దిశ) చైర్మన్ పురందేశ్వరి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, ఆయా పథకాల ద్వారా ప్రజలు లబ్ధిపొందేలా చూడాలని రాజమహేం ద్రవరం లోక్‌సభ సభ్యురాలు,దిశ కమిటీ చైర్మన్ దగ్గుబాట పురందేశ్వరి అన్నారు.మంగళవారం రాజమహేంద్ర వరం నగరపాలకసంస్థ కార్యాలయంలో జరిగిన తూర్పుగోదావరి జిల్లా అభివృద్ధిసమన్వయ, పర్యవేక్షణ కమిటీ(దిశా)సమావేశానికిఆమెఅధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధపథకాల స్థితిగతులను తెలుసుకోవడానికి, అమలులో ఉన్న లోటుపాట్లను సరిదిద్ది పథకాలను మరింత సమర్ధవంతంగా అమలు చేసేలా ఈసమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశం లో సమీక్షా చేసిన వాటిపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడానికి దిశ కమిటీ సమావేశం దోహదం చేస్తుందని చెప్పారు. క్షేత్రస్థాయిలో ఆయా పథకాల అమలు ఎలా జరుగుతుందో ప్రజా ప్రతినిధులకు అవగాహన ఉంటుంది కనుక వారిని కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్, ఘన వ్యర్థాల నిర్వహణ, జల్ జీవన్ మిషన్, అమృత్ పథకం, ఫసల్ బీమా యోజన, పింఛన్లు, గృహ నిర్మాణం, క్షయ వ్యాధి నివారణ కార్యక్రమం,పీఎం సూర్యఘర్ పథకాలపై ఎమ్మెల్సీ సోము వీర్రాజు,ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణ, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతితో కలసి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రతిపథకంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వాటా, నమోదైన లబ్ధిదారుల సంఖ్య, ఇప్పటివరకు జరిగిన పురోగతిని అధికారులను అడిగి తెలుసుకు న్నారు. ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను తెలుసు కొని పథక లోపాలను సరిదిద్దడానికి, సమర్థంగా అమలు చేయడానికి

- తరువాయి 2లో..

## ప్రజాసంతృప్తి స్థాయిలలో

## పురోగతి సాధించాలి



**అమలాపురం,మేజర్‌న్యూస్:** ప్రభుత్వ సేవలు పౌరులకు అందించడంలో సంతృప్తి స్థాయిలలో పురోగతి సాధించాల్సిన అవసరం ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.నిషాంతి అన్నారు. మంగళవారం అమరావతి నుండి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి భూపరిపాలన ముఖ్య కమిషనర్ జి.జయలక్ష్మి మరియు కార్యదర్శి ఎన్.ప్రభాకర్ రెడ్డి లు వివిధ జిల్లాల జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించి అందరికీ ఇల్లు భూముల క్రమబద్ధీకరణ-2025, గృహాల మంజూరుకై దరఖాస్తు చేసిన లబ్ధిదారుల కుల ధ్రువీకరణ పత్రాలు విచారణ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన వినతుల పురోగతి సంతృప్తి స్థాయిలు పెంపుదల అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు బరియల్ గ్రౌండ్స్ లేని గ్రామాలలో నిర్మాణానికి

- తరువాయి 2లో..

## ఘనంగా దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు

**కొత్తపేట నియోజకవర్గ బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి**





**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా రావులపాలెం కాపుల కళ్యాణ మండపంలో జరిగిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అమలాపురం పార్లమెంటరీ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, కొత్తపేట నియోజకవర్గపరిశీలకులు సిరివరపు శ్రీనివాస రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా రైతులకు సన్మాన కార్యక్రమం చేపట్టి పూలమాలలు వేసి రైతులచే వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కేక్ కట్ చేయించారు. అనంతరం రైతులకు, వృద్ధులకు దుస్సాలువాలతో సన్మానం చేసి పళ్ళు పంపిణీ కార్యక్రమాలు చేశారు.ఈ కార్యక్రమంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రారంభిం చేందుకు నియోజకవర్గ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి కారణజన్ముడు అని చిన్ననాటి నుండే ప్రజలకు సేవ చేయాలని గొప్ప సంకల్పంతో ఎదిగిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు. పెద్దయ్యాక పెద్ద డాక్టర్ అయ్యి


- తరువాయి 2లో..

## 'ప్రసాద్' పథకం ద్వారా అన్నవరం ఆలయం అభివృద్ధి

**రూ.25.32 కోట్ల అభివృద్ధి పనులకు**
**వారంలోగా టెండర్లు ఖరారు ..**
**త్వరలో పనులు ప్రారంభం**
**కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ వెల్లడి**

**కాకినాడ,జూలై 8మేజర్‌న్యూస్ :** దేశంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, వారసత్వ ప్రదేశాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న' ప్రసాద్' ( పిలిగ్రిమ్ రెజువెంటేషన్ అండ్ స్పిర్చువల్ అగ్మెంటేషన్ డ్రైవ్) పథకంద్వారా కాకినాడ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్రం భారీగా నిధులు మంజూరు చేసిందని,ఈనిధులతో ఆలయపరిసరాల్లో చేపట్ట బోయే పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ వచ్చే వారం ఖరారు రానుందని

- తరువాయి 2లో..



# రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం ధ్యేయంగా కూటమి ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

అడ్డుకుని రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని అన్నారు. సంక్షేమం, అభివృద్ధితో యువతకు ఉజ్వలభవిష్యత్తును అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం మని అన్నారు.గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా రాష్ట్రంలోగృహనిర్మాణ పథకంపూర్తిగా కుంటుపడిందని,తమ ప్రభుత్వం దానిని తిరిగి గాడిలో పెట్టి, పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వడమే లక్ష్యంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం గృహ నిర్మాణం కోసం కేటాయించిన ?3,800 కోట్ల నిధులను గత ప్రభుత్వం దారి మళ్లించిందనిస్మశానాలు, చెరువుల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చి పేదలను మోసం చేశారని, దీనివల్ల నిర్మాణాలు నిలిచిపోయాయని అన్నారు.ఎస్సీ, బీసీలకు అందించిన అదనపు సహాయాలను గత ప్రభుత్వం రద్దు చేసిందని, కూటమి ప్రభుత్వం ఎస్సీ, బిసిలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు, ప్రిమిటీవ్ తెగలకు లక్ష రూపాయలు అదనపు సాయం అందిస్తూ గత ఏడాది కాలంలో 2.5లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిందన్నారు. పియంఏవై-1పథకంగడువు 2024తో అయి పోయినా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి 2026 జూన్ వరకు కొనసాగించేదుకు అనుమతి పొందామని, గడువు ముగిసేలోపు మరో7లక్షల ఇళ్లను పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు .రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిని ప్రోత్సహించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని..పెట్టుబడిదారులకు పూర్తి భద్రత, సహకారం అందించి, వ్యాపార అనుకూల వాతావరణాన్ని కల్పిస్తున్నా మన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలకు అనువైన వాతావరణం కల్పించి 9.5 లక్షల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమల స్థాపనకు ఒప్పందాలు చేసుకోవడం జరిగిందని, ఇప్పటికే ?6.5 లక్షల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు భూమి పూజ, పనులు ప్రారంభం చేసాయన్నారు. వీటి ద్వారా 2027-28 నాటికి 4.5 లక్షల ఉద్యోగాలు రాష్ట్రం లోని యువతకు చేకూరనున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల కల్పన క్రింద మెగా డీఎస్సీ ద్వారా 16,637 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ జరుగుతోందని, పోలీస్, వైద్య శాఖల్లోని ఖాళీలను కూడా త్వరలోనే భర్తీ చేస్తామని మంత్రి తెలియజేసారు. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు వస్తేనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, పెట్టుబడులను అడ్డుకుంటే, రాష్ట్ర యువత భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుందని ప్రజలు గమనించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్తు కోసం శాంతియుతమైన, పారిశ్రామిక అనుకూల వాతావరణాన్ని సృష్టించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ప్రజాసంతృప్తి స్థాయిలలో పురోగతి సాధించాలి

మొదటిపేజి తరువాయి

రాబోయే మూడు సంవత్సరాలలో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ సేవలను ప్రతిఅంశంపట్ల సంతృప్తి స్థాయిలను మెరుగు పరచాలని ఆదేశించారు. ఇప్పటికే ఐవీఆర్ఎస్ ద్వారా ప్రభుత్వం సేకరిస్తున్న సంతృప్తి స్థాయిలు తక్కువగా ఉన్నాయని ఆమె స్పష్టం చేశారు. గ్రామ సచివాలయాల ద్వారా పాజిటివ్ నెగిటివ్ అంశాలను విశ్లేషించి ప్రజలసంతృప్తి స్థాయిలను మెరుగుపరచాలని ఆదేశం చారు. ఆర్ఓఆర్ ముటేషన్లు, వన్ బి, పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ, అంశాలలో ఆశించినపురోగతిలేదని, మెరుగుపరచాలన్నా రన్నారు. ప్రభుత్వ సూచనలకు అను గుణంగా పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారానికై మెరుగైన పనితీరు కనపరిచి రిటైర్మెంట్ అయిన తాహసిల్దార్, ఉప తాహసిల్దార్లను నియమించుకొని వారికున్న అనుభవం సలహాలు సూచనలతో పూర్తిస్థాయిలో అర్జీలపై విచారిస్తూ నూటికి నూరు శాతం సంతృప్తి స్థాయిలను చేరుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సులలో అందిన సమస్యల పరిష్కారానికి ఇదేవిధంగా చర్యలు గైకొంటూ మోడల్ రోల్ పోషించాలన్నారు. ఎల్పీఎంలు విభజన జరగని మూలంగా అన్న దాత సుఖీభవ తల్లికి వందనం పథకాల అమలులో తిరస్కరణ గురైన లబ్ధిదారులకు మరల దరఖాస్తులను విచారించి విభజన ప్రక్రియ నిర్వహించి అర్హులకు ఒక అవకాశాన్ని ఇవ్వాలన్నారు. ప్రతి అంశాన్ని పక్కా ప్రణాళికతో ముందుకు తీసుకుని వెళ్లి ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. బేసిక్ రికార్డు ఆధారంగా భూపరిపాలన ఫిర్యాదులను పరిష్కారానికి చర్యలు గైకొనాలన్నారు. వివిధ అంశాలపై మండలాల వారీగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకొని అందరూ ముందుకు సాగాలన్నారు. భూ సర్వే ప్రక్రియ డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలన్నారు. ఎల్పీఎంల విభజన అంశాలపై ప్రాపర్‌గా దృష్టి సారించి విభజిస్తూ అర్హులందరికీ న్యాయం చేకూర్చాలన్నారు. అందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల కుల ధ్రువీకరణపై విచారించాలని ఆదేశించారు. త్వరలో డిజిటల్ పాస్ పుస్తకాలు వస్తాయని పాత పాస్ పుస్తకాలను తీసుకుని కొత్త వాటిని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా భూయజమాన్యాలకు అందించాల్సి ఉంటుందన్నారు. రెగ్యులర్‌గా భూ పరిపాలన రీసర్వే అంశాలపై మండల స్థాయి నుండి సమీక్షిస్తూ ఆశించిన పురోగతిని తీసుకుని రావాలన్నారు. 706 లేఔట్లలో ఖాళీగా ఉన్న ప్లాట్లను గుర్తించి అర్హులకు అందించాలన్నారు. ఈ కార్యక్ర మంలో డిఆర్ఓ రాజకుమారి, ఆర్డీవోలు కే.మాధవి, పి.శ్రీకర్, డి.అఖిల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు

మొదటిపేజి తరువాయి

పేదోళ్లందరికీ సేవ చేసేయ్యాలనీ, వైద్యాన్ని పేదవాడికి అందుబాటులోకి తీసుకురావాలని కలలు కన్నారన్నారు.104,108 ఆరోగ్యశ్రీ ఇప్పుడు ఎంతోమంది పేదల పాలిట సంజీవని ఆరోగ్యశ్రీ వైఎస్ చలవతోనే ఏర్పడిందని ఆమె విశ్లేషించారు. అనంతరం మిగిలిన వక్తలు మాట్లాడుతూ మంత్రిగా, ముఖ్యమంత్రిగా వై.ఎస్.పాలనా సామర్థ్యం నిరూపించుకున్నారని, పేదవాడికి వైద్యం అందుబాటులోకి తెచ్చిన ఆరోగ్యశ్రీ సృష్టికర్త డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి కారణంగా ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగాలని ఆకాంక్షించారు.బాబు షూటి మోసం గ్యారంటీ మీటింగ్‌లో మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలో బూటకపు హామీలు ఇచ్చి గద్దెనెక్కి కనీస కార్యక్రమాలు చేపట్టకుండా కక్షసాధింపు చర్యలు చేస్తూ పరిపాలన సాగిస్తున్నారని, ఇదిచాలా దురదృష్టకరమన్నారు. 45 రోజులు కార్యక్రమాలకు గాను మొదటగా బాబు షూరిటీ మోసం గ్యారెంటీ లోగోను క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తు, ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వైసిపి గ్రూపులో జాయిన్ అయ్యి మీ నిర్ణయాన్ని తెలియజేయవచ్చు అని తెలిపారు.ఈకార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు శాఖ ప్రసన్నకుమార్ దేవిద్రాజు, కర్రి నాగిరెడ్డి, బోనం సాయిబాబు, పోరాట లక్ష్మణరావు, కుడుపూడి శ్రీనివాసరావు, బొక్క వెంకటలక్ష్మి, శ్రీనివాస్ రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమంతో కూటమి ప్రభుత్వ పాలన

**- 32&26 డివిజన్ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో వనమాడి కొండబాబు**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో సుపరిపాలన కొన సాగించడం జరుగుతుందని కాకినాడసిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక 32 మరియు 26వ డివిజన్లలో ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఏపీని సువర్ణాంధ్రగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికీ వెళు తుంటే చైతన్యవంతులైన ప్రజలు ఆశీర్వదించి ఆదరిస్తున్నారని, కూటమి పాలనలో పెన్షన్ రూ.4 వేలు ఇవ్వడం, తల్లికి వందనం, దీపం పథకంలో భాగంగా ఉచితగ్యాస్ సిలిండర్లు ఇచ్చినట్లు వారే చెబుతున్నారని కొండబాబు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎస్.కె.రహీమ్, పలివెల రవి అనంత కుమార్,పంతాడిరాజు,డివిజన్ నాయకులు రిక్కా లక్ష్మి,సంఘాని నాగూర్, ఎం.డి.అన్సర్, సీరపు రమణారెడ్డి, ఎం.డి.కరీముల్లా, తోట రెడ్డి, చల్లా వెంకటరమణ, పాలెపు రాజు, రిక్క సత్తిబాబు, పి.ధర్మారావు, వి.దుర్గారావు, మేడ విజయలక్ష్మి, నాగేశ్వరరావు, ఓలేటి సీత,సంఘాని పెద్దనూకరాజు, రమ్య, ఎం.డి.బాక్సర్, కొల్లు ప్రకాష్,టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు చొరవ చూపాలి

మొదటిపేజి తరువాయి

సూచనలు చేశారు.ఇందులో భాగంగా గ్రామీణ ఉపాధి హామీ పథక పని దినాలను పెంచాలని, డ్రైయిన్ ల నిర్మాణం అంచనా వ్యయాన్ని లక్ష రూపాయల నుంచి పది లక్షలకు పెంచాలని, రహదారుల వెడల్పును పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగకపోవడం వల్ల 15 ఆర్థిక సంఘం నిధులు అందడం లేదని, అమృత్ పథకంలోని ఈ నిబంధన నుంచి రాష్ట్రాన్ని మినహాయించా లని కేంద్రాన్ని కోరనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జల్ జీవన్‌మిషన్ పనులు సక్రమంగా జరగలేదని వీటిపైవిచారణజరపాలని ఈసమావేశంలో నిర్ణయించి నట్లు చెప్పారు. ఆయిల్ ఫామ్ యంత్రాలను ఉన్నతీకరించాల్సిన (అప్ గ్రేడ్) అవసరం ఉందన్నారు. సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు సర్టిఫికేషన్ ఇవ్వాలని చెప్పారు. వీటికి మెరుగైన ధర లభించడం కోసం జిల్లాలోని మార్కెట్ యార్డు లను ఈనామ్‌తో అనుసంధానించాలని చెప్పారు. విజయవాడలోని కొబ్బరిబోర్డు కార్యాలయాన్ని రాజమండ్రి లేదా అమలాపురానికి తరలించాలన్నారు.పసల్ బీమా యోజన వర్తించే పంటలలో పొగాకును కూడా నోటిఫై చేయాలని కేంద్రానికి సిఫారసు చేయనున్నట్లు తెలిపారు.సర్వైకల్ క్యాన్సర్, సిజేరియన్లు వంటి మహిళా ఆరోగ్య అంశాలపై క్యాంపెయిన్ నిర్వహించా లన్నారు. క్షయ వ్యాధి నియంత్రణ కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతి ఒక్కరూ ఒక టి.బి.రోగిని దత్తత తీసుకోవాలన్నారు. "నిక్షయ మిత్ర"గా ఒక టీబీ పేషెంట్ ను దత్తత తీసుకున్న జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించారు.పథకాలు అమలు సమయంలో ప్రోటోకాల్ తప్పక పాటించాలని,ప్రజా ప్రతినిధులను విస్మరించవద్దని అధికారులకు సూచించారుఅనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ...గతప్రభుత్వ హయాంలో అనర్హులకు కూడా వికలాంగుల పెన్షన్లు ఇచ్చారని దీనికి బాధ్యులైన అధికారులపై చర్యలు చేపట్టాలని కోరారు. క్షయ వ్యాధులు ఇటీవల కాలంలో మళ్లీ పెరగడానికి గల కారణాలను అన్వేషించాలన్నారు. అమలవుతున్న పథకాల గురించి రైతులకు అవగాహన ఉండటం లేదని, వారికి అవగాహన కల్పించాలన్నారు. రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో జల్ జీవన్ మిషన్ పథకంలో అవకతవకలు జరిగాయని, పైపులైన్లు సరిగా వేయకపోవడంవల్ల ఎవరికి తాగునీరు అందలేదని చెప్పారు. హౌసింగ్ బోర్డ్ లో తాగునీటి సమస్య ఉందని పాలచర్ల నుంచి పైప్ లైన్ వేసి నీరందించాలని సూచించారు.ఈ సమావేశంలో జెడ్పీ సి ఈ వో లక్ష్మణరావు,సీతానగరం పెరవలి కడియం ఎంపిపిలు , చిట్యాల, కేశవరం, ధర్మవరం, ఎమ్ ఆర్ పాలెం పంచాయితీలు సర్పంచ్ లు (దిశా కమిటీ సభ్యులు), జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రసాద్' పథకం ద్వారా అన్నవరం ఆలయం అభివృద్ధి

మొదటిపేజి తరువాయి

కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ వెల్లడించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గతప్రభుత్వ హయాంలో అన్నవరం ఆలయాన్ని ప్రసాద్ స్కీం ద్వారా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవచూపినా అప్పటి ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించిం దన్నారు. ఎన్నికలకు ముందు అప్పటికప్పుడు తూతు మంత్రంగా ప్రతిపాదనలు పంపడంతో కేంద్రం ప్రాజెక్టును పక్కన పెట్టిందన్నారు. ఈదశలోరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టెంపుల్ టూరిజంపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారించడంజరిగిందన్నారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో గత ఏడాది కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను, సంబంధిత శాఖ అధికారులను ప్రత్యేకంగా కలిసి అన్నవరం ఆలయ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేయడంతో కేంద్రం సానుకూలంగా స్పందించి గత ఏడాది డిసెంబర్‌లో 'ప్రసాద్' పథకం ద్వారా రూ.25.32కోట్లు మంజూరు చేసిందన్నారు. సాంకేతిక కారణాలతో టెండర్ల ప్రక్రియ ఆలస్యం అయిందని,వచ్చేవారంలోగా టెండర్లు ఖరారై త్వరలోనే పనులు ప్రారంభమవుతా యని తెలిపారు.ఈ నిధులతో అన్నవరం కొండపై నూతన అన్నదాన కాంప్లెక్స్ నిర్మాణం, క్యూ కాంప్లెక్స్ అభివృద్ధి, రిటైనింగ్ వాల్ నిర్మాణం, ఆలయ పరిసరాల్లో ఈ- వాహనాల ఏర్పాటు, సెవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణం తో పాటు భక్తులు సౌకర్యార్థం మరింత మెరుగ్గా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తిచేసి అందుబాటులో తీసుకొచ్చేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# రోటరీ చేయూత భవన్‌లో వినూత్న అక్షరాభ్యాసం



**- నిరుపేద పిల్లలకు తల్లి లాంటి ప్రేమ -తండ్రి లాంటి రక్షణ కేవలం చేయూతకే సాధ్యం : డా॥రావు**

**కాకినాడ,మేజర్‌న్యూస్** : రోటరీ చేయూత భవన్‌లో వినూత్న అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సుధా యూరాలజీ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎస్.వి.ఎస్. రావు, రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు, వంశీ చెస్ట్ హాస్పిటల్ అధినేత డాక్టర్ గోపీనాథ్, ట్రస్ట్ హాస్పిటల్ వైద్యులు కార్యదర్శి డాక్టర్ సాన ప్రవీణ్, క్లబ్బు ఫౌండేషన్ కమిటీ చైర్మన్ ట్రస్ట్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎస్.రామకృష్ణ లు చేయూత సంస్థలో ఈ సంవత్సరం అడ్మిషన్ పొందిన విద్యార్థులచే అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. పీడీజి డాక్టర్ విశ్వేశ్వరావు మాట్లాడుతూ నిరుపేద పిల్లలకు తల్లి లాంటి ప్రేమ మరియు తండ్రి లాంటి రక్షణ కేవలం చేయూత సంస్థకే సాధ్యమని అన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా నిరుపేద పిల్లలను విద్యావంతులుగా చేయడంలో సంస్థ కార్యవర్గం మరియు సభ్యులు అంకితభావంతో పనిచేయడం అభినందనీయమని డాక్టర్ రావు అన్నారు. నిరుపేద మరియు అనాథ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించడం, వారిని సమాజంలో గౌరవంగా జీవించే విధంగా వారిని తీర్చిదిద్దడంలో చేయూత సేవలను డాక్టర్ రావు ప్రశంసించారు. ఉత్తమ విద్యార్థులుగా తీర్చి దిద్దడంలో చేయూత చేస్తున్న కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని డాక్టర్ రావు అన్నారు.ఈ సందర్భంగా చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మొండి రవికుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం రోటరీ గోల్డెన్ జూబ్లీ మరియు చేయూత సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత విద్య కోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 78 దరఖాస్తులు రాగా అందులో అర్హులను ఎంపిక చేయడం జరిగిందని, 61 మంది దాకా ప్రవేశం కల్పిస్తున్నామని చెప్పారు. వీరందరికీ ఉచిత విద్య తో పాటు భోజన వసతి సదుపాయాలను కల్పించబడుతుంది అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తమ సంస్థ నిరంతరం సేవాకార్యక్రమాలు నిర్వహిస్తోందని చెప్పారు.నిరుపేద పిల్లలు మరియు అనాథ పిల్లలను విద్యావంతులు చేయాలన్నదే తమ లక్ష్యమని డాక్టర్ రవికుమార్ చెప్పారు. ఈ విద్యార్థులకు ఆరోగ్యపరంగా ఏ సమస్య వచ్చినా లాస్య హాస్పిటల్ అధినేత డాక్టర్ త్రిమూర్తులు రాయుడు మరియు డా. విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందించబడుతోందని, అవసరమైన మందులు కూడా వారే ఉచితంగా సమకూరుస్తున్నారని డాక్టర్ రవికుమార్ అన్నారు. పిల్లల్లో విద్యతో పాటు ఇతర కరికులం ఆక్టివిటీస్‌ను తమ సంస్థ సభ్యులైన ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో చూస్తున్నారని అన్నారు. గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో చేయూత నుండి వెళ్లిన విద్యార్థులు సెంట్ పెర్సెంట్ ఉత్తీర్ణత కావడం తమ కెంతో ఆనందంగా ఉందని, అందుకు సహకరించిన రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సభ్యులు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని డాక్టర్ రవి అన్నారు. చదవడం రాయడం రాని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి ప్రత్యేక తరగతులను కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు.కార్యక్రమంలో రోటరీగోల్టెన్ జూబ్లీ క్లబ్ చిరంజీవి రెడ్డి, నల్లమిల్లి మాచారెడ్డి, నరహరిశెట్టి రవికృష్ణ, చేయూత కార్యదర్శి అలీమ్, కోశాధికారి చింత సూర్యనారాయణ, బదిరెడ్డి వెంకన్న తోపాటు పలువురు పాల్గొన్నారు.

# నాటుసారా అమ్మకాలపై దాడి- వ్యక్తి అరెస్ట్



**కాకినాడ,మేజర్‌న్యూస్** : సామర్లకోట మున్సిపాలిటీ పరిధినందు గల కుమ్మరి వీధి నందు మంగళవారం పోలీసులు జరిపిన దాడులలో సామర్లకోటకు చెందిన గుబ్బల వీర ఆదివిష్ణు అనే వ్యక్తిని 5 లీటర్లు సారాయితో అరెస్టు చేసి రిమాండుకు తరలించడం జరిగిందని సిఐ కె.రామమోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దాడులలో ఎస్సై ఎం.వి.వి.బి.కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ, మంద కృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలు



కాకినాడ, మేజర్ న్యూస్ : ఈ కాకినాడ జిల్లా కేంద్రంగా ఉన్న మాదిగ పేటలలో స్థానిక గోలిలపేట పెద్దలు యువత ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు జిల్లా ఇంచార్జ్ సూరిపాక వాసుదేవరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మరియు కాకినాడ జిల్లా కో ఇంచార్జ్ పసుపులేటి చినబాబు మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు వల్లూరి సత్తిబాబు మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ కాకినాడ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పలివెల నవీన్ మాదిగ పాల్గొని మొదటగా గోలీలపేట ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సీనియర్ నాయకులు యువత ఆధ్వర్యంలో జగన్నాధపురం బ్రిడ్జి వద్ద నుండి గోలీలపేట రాములవారి గుడి వరకు బైక్ ర్యాలీ నిర్వహించి ఎమ్మార్పీఎస్ జండా ఆవిష్కరణ చేసి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం మరియు వారి పుట్టినరోజు సందర్భంగా 40 కేజీల కేక్ కటింగ్ చేసి వర్గీకరణ సాధకుడు మందకృష్ణకి ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ గత 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమ పోరాటంలో ఈ సమాజానికి సాధించి పెట్టినటువంటి ఫలితాలు గురించి వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డోకుబుర్ర భద్రం మాస్టర్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరి రాజా, పువ్వుల భాస్కరరావు మాదిగ, మిరియాల వీరబాబు మాదిగ, మోటుకూరి వరలక్ష్మి మాదిగ, ఏడిద ప్రసాద్ మాదిగ, ఏడిద నూకరాజు మాదిగ, చెందాడ చిన్న మాదిగ, తుమ్మలపల్లి చిన్న మాదిగ, మిరియాల కుమార్ మాదిగ, వలంధపేట పెద్దలు పువ్వల సత్యనారాయణ మాదిగ, మందపల్లి రాజేంద్ర రావు మాదిగ, మిరియాల రాజు మాదిగ, తుమ్మలపల్లి సంతోష్ కుమార్ మాదిగ, నందిక వీరబాబు మాదిగ, పువ్వల దిలీప్ మాదిగ, మోటుకూరి విజయ్ కుమార్ మాదిగ, మిరియాల వినయ్ మాదిగ, సవరపు అప్పన మాదిగ, మిరియాల బుల్లి మాదిగ, రేచర్లపేట పెద్దలు దూలపల్లి కృష్ణ మాదిగ, దూలపల్లి రవికుమార్ మాదిగ, కాకినాడ రూరల్ ఇంచార్జ్ తాతపూడి దివాకర్ మాదిగ, మడికి భాను ప్రకాష్ మాదిగ, పలివెల సత్యనారాయణ మాదిగ, నేకూరి ఆనంద్ మాదిగ, సంకుల లీల మాదిగ, ఏడిద దేవి మాదిగ, సుమ మాదిగ, రాజేశ్వరి మాదిగ, పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఎంఎస్ నాయకులు, కార్యకర్తలు, యువతీ యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు వైయస్సార్ - బెజవాడ



**- మాజీమంత్రి కన్నబాబు క్యాంప్ కార్యాలయం ఘనంగా వైఎస్సార్ జయంతి**

**- వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేసిన జడ్పిటిసి కిట్టు**

**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్** : రైతు బాంధవుడు, జలయజ్ఞ ప్రదాత, ఆరోగ్యశ్రీ రూపకల్ప, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని వైసిపి సీనియర్ నాయకులు, జెఎన్టియుకె ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ సత్య నారాయణ, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ అనసూరి ప్రభాకర్ అన్నారు. స్థానిక వైద్య నగర్ మాజీ మంత్రి కన్నబాబు వైసిపి జిల్లా కార్యాలయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి ఘనంగా నిర్వహించారు. వైసిపి నాయకులు జెడ్పిటిసి కిట్టు, బెజవాడ సత్యనారాయణ ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలవే సి ఘన ఘన నివాళులర్పించి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో వైయస్సార్ ముద్ర ఎవరు చిలిపివేయలేరని ఆయన పథకాలే నేటికీ నిదర్శనం అని గుర్తు చేశారు. అనంతరం ఆదర్శ వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. వైసీపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి మంగళవారం హైదరాబాద్ దుండిగల్‌కు చెందిన ఏలూరి ఎస్.ఎస్. దివాకర్, సరళాదేవి దంపతులు రూ.1,0,5001లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

# బూత్ ఆఫీసర్లకు ఎలక్టోరల్ మేనేజ్‌మెంట్‌పై శిక్షణ



**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : ఎలక్టోరల్ మేనేజ్‌మెంట్ శిక్షణా కార్యక్రమం మంగళవారం నాలుగో రోజు కొనసాగింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 53-రంపచోడవరం (ఎస్.టి) శాసనసభ నియోజకవర్గంలో బూత్ లెవెల్ ఆఫీసర్ల (బిఎల్‌ఓలు)కు ఎన్నికల జాబితా నిర్వహణ (ఎలక్టోరల్ మేనేజ్మెంట్)పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈశిక్షణ కార్యక్రమం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. భారత ఎన్నికల సంఘానికి అనుబంధ సంస్థ ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాలు మేరకు దేశవ్యాప్తంగా ఈ శిక్షణ నిర్వహించబడుతోంది. శిక్షణ కార్యక్రమం నాలుగో రోజు బ్యాచ్ నెం.4గా కొనసాగింది.ఇందులో 50 మంది బూత్ లెవెల్ ఆఫీసర్లు పాల్గొన్నారు. ప్రతీ రోజూ 50 మంది చొప్పున మొత్తం 9 బ్యాచ్‌లుగా ఈ శిక్షణ నిర్వస్తున్నారు. మొత్తం 399 బిఎల్‌ఓ లు కోసం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ సునీత, మాస్టర్ ట్రైనర్ సుధా ప్రకాష్ మార్గనిర్దేశం చేశారు.

# ఎటపాక మండల వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదిన వేడుకలు



**ఎటపాక, మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలోని తోటపల్లి గ్రామంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదిన వేడుకలను ఎటపాక మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ముందుగా జడ్పిటిసి ఉబ్బా సుస్మిత, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు ఆకుల వెంకట రామారావు,పూలమాలలు వేసి, నివాళులర్పించడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు మాట్లాడుతూ వైఎస్ఆర్ చేసిన సంక్షేమ పతకాల గురించి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో అభివృద్ధి పనుల గురించి, మాట్లాడడం జరిగింది. అనంతరం గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 1978లో మొదటిసారిగా పులివెందుల నియోజకవర్గం నుంచి ఎన్నికై ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలవడం జరిగింది అని, కడప నియోజకవర్గంలో నుంచి నాలుగు సార్లు పోటీ చేసి పార్లమెంటులో అడుగుపెట్టడం జరిగింది సూపర్ అని, 2003లో 1463 కిలోమీటర్ల పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను తెలుసుకున్నారు అని, అనంతరం 2004లో జరిగిన ఎన్నికలలో పులివెందుల నియోజకవర్గం నుంచి 40 వేల ఓట్ల మెజార్టీతో గెలవడం జరిగింది అని, అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ స్థానాలు రావడంతో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠాన్ని కైవసం చేసుకోవడం జరిగింది అని ఆయన అన్నారు. రాజశేఖర్ రెడ్డి తనయుడైన వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 నుంచి రెండు సంవత్సరాల కరోనా కష్టకాలం అయిపోయినాక మిగతా మూడు సంవత్సరాలలో 15 వేల సచివాలయాలు, 11 వేల వార్డ్ క్లినిక్లు 11 రైతు భరోసా కేంద్రాలు, 45 వేల స్కూళ్ల ప్రభుత్వ ఆధునికీకరణ, 32 లక్షల ఇళ్లకు పట్టాలు, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, మరియు 16 లక్షల ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉద్యోగాలు, విజయవాడ రిటర్నింగ్ వాల్, విజయవాడ ఫ్లైఓవర్, విజయవాడ బెంజ్ సర్కిల్, పది ఫిషింగ్ హార్బర్లు, 14 సిపోర్టు, 17 మెడికల్ కాలేజీలు, ఈబీసీ నేస్తం, 0 వడ్డీ, గోరుముద్ద, విద్యా కానుక, విద్యా దీవెన, వసతి దీవెన, వైఎస్ఆర్ చేయూత, ఇవే కాకుండా ఇంకా ఎన్నో మెనీఫెస్టోలో లేనటువంటి పథకాలను కూడా అమలు చేసినటువంటి ఘనత జగన్ మోహన్ రెడ్డి అని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి ఒక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కూడా మళ్లీ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి కోసం పనిచేసి జగన్‌ని సీఎం చేయవలసిన బాధ్యత ఉందని ఈ సందర్భంగా కార్యకర్తలకు అభిమానులకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా తోటపల్లి గ్రామపంచాయతీలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న సన్నీల ప్రసాదరావు కుటుంబాన్ని వైఎస్ఆర్సిపి నాయకులందరూ పరామర్శించి ఆ కుటుంబానికి 25కేజీల రైస్ మరియు నిత్యవసర వస్తువులు, 2000 రూపాయలు సహాయం చేయడం జరిగింది. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు,జడ్పిటిసి ఉబ్బా సుస్మిత, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, సర్పంచ్ మోసం కన్నా, సర్పంచ్ తెల్లం నవీన్ కుమార్, గొల్ల నరేష్ ఉపసర్పంచ్, తోట శశి కుమార్, కోడూరి నవీన్ కుమార్, ఆకుల దయాకర్, కొప్పుల వెంకటేశ్వరరావు, భోగాల వీరారెడ్డి అన్నెం జయ చంద్రారెడ్డి, అన్నెం ఏడుకొండలు రెడ్డి, తామరపల్లి ప్రదీప్, ములకలపల్లి విజయబాబు ధారా రమేష్, కురసం రాజశేఖర్ మోట వంశీ, పూజారి వెంకన్న, ఎర్రగోళ్ల నరసింహారావు, చల్లమని యనమల రమేష్, రాయన్నపేట ఎంపీటీసీ, ప్రభాకర్, ఘంటసాల రవి, ప్రభాకర్, అప్పల్ రెడ్డి, మారాసు నాగేశ్వరరావు, సుకు నాయక్, దుర్గ, కడియాల శేషగిరిరావు , అల్లాడి ప్రభాకర్, పుచ్చులపాటి వెంకటేశ్వర్లు, చిలువేరు కోటేశ్వరరావు మరియు నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగి వెంకటేశ్వరరావును పరామర్శించిన బెజవాడ



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** తిమ్మాపురం అవంతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ కోశాధికారి విశ్రాంత ఉద్యోగి కొసన వెంకటేశ్వరరావు ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద ఉంటున్న ఆయనను తిమ్మాపురం గ్రామ సర్పంచ్ జేఎన్టీయూకే ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ బెజవాడ సత్యనారాయణ, అవంతి నగర్ కాలనీవాసులు జర్నలిస్ట్ బిందాన సురేష్, రామచంద్రరావు, పోశయ్య లతో ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి, వారి కుటుంబం సభ్యులతో యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బెజవాడ మాట్లాడుతూ అవంతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధికి వారు చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు.

# రెడ్ క్రాస్‌లో ఘనంగా వైయస్సార్ 76వ జయంతి



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామం సంతోష్ నగర్‌లో గల వృద్ధుల ఆశ్రమం అయిన రెడ్ క్రాస్‌లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు వైయస్సార్సీపి రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి, రామశర్మ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వృద్ధులకు అల్పాహారము మధ్యాహ్నం భోజనం అందించారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు నాగమణి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించారని గుర్తు చేశారు. మాట ఇస్తే మడమ తిప్పని నాయకుడు రాజశేఖర్ రెడ్డి అయితే తండ్రికి తగ్గ తనయుడుగా ప్రజలకు తను ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అందించారని తెలిపారు. మరలా రాజన్న రాజ్యం వస్తుందని గుర్తు చేశారు. అనంతరం వైసిపి నాయకులు అనుసూరి ప్రభాకర్ రావు, సర్పంచ్ బెజవాడ వీర వెంకట సత్యనారాయణ లు మాట్లాడుతూ అపర భగీరథుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్ అందించిన ఘనత ఆయనదేనని, ఈరోజు ప్రజలు సంతోషంగా ఉన్నారంటే అది వైయస్ రాజశేఖర్ రెడ్డి అందించిన సంక్షేమమని అన్నారు. అలాగే తండ్రికి తగ్గ తనయుడుగా ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించిన ఘనత వైయస్ జగన్‌దేనని తండ్రి రెండు అడుగులు వేస్తే తనయుడు మరో నాలుగు అడుగులు ముందుకేసి ప్రజలకు దగ్గరయ్యారని అన్నారు. జమ్మలమడక నాగమణి రామశర్మ దంపతులు వృద్ధులకు అల్పాహారం భోజనం అందించడం అభినందనీయమన్నారు. మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు ఆదేశాలతో అన్ని గ్రామాల్లో వైయస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొప్పుశెట్టి శివ, గుత్తుల సూర్యప్రకాశరావు, నందిపాటి ఆదినారాయణ, కుసుమ రెడ్డి, సిద్ధ శివాజీ, సుభాష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజశేఖర్ రెడ్డి సేవలు ప్రశంసనీయం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం ఆయన జయంతి సందర్భంగా ఆత్రేయపురం అల్లూరి సీతారామరాజు సెంటర్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, 108 సేవలు వంటి సేవలు పేదలకు అందించి అందరి మన్ననలు చూరగొన్న మహోన్నత వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు చిలువూరి రామకృష్ణంరాజు, పచ్చమట్ల గోపాల రాజు, వేగేశ్న గోపాలరాజు, గొట్టుముక్కల గోపిరాజు, ముదునూరి సురేష్ రాజు, గాంధీ రాజు తదితరులు ఉన్నారు.

# పర్యాటక రంగ అభివృద్ధికై తీరం వెంబడి ఆరు టూరిజం పాయింట్లు ఏర్పాటు

**– జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికై గోదావరి నది తీరం వెంబడి ఆరు అడ్వెంచర్ టూరిజం పాయింట్ల అభివృద్ధికి టెండర్లు పిలవడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ పర్యాటక రంగ మరియు అడ్వెంచర్ టూరిజం ఏజెన్సీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి టెండర్ ప్రతిపాదనలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి తీరం వెంబడి దిండి గ్రామంలో మూడు పాయింట్లు దిండి–అంతర్వేది మధ్య ఒక పాయింట్ను అంతర్వేదిలో ఒక పాయింట్ ఆత్రేయపురంలో మరొక పాయింటును ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ యొక్క పాయింట్లలో ఏజెన్సీలు వాటర్ యాక్టివిటీ అడ్వెంచర్ కార్యక్రమాల విధివిధానాలపై సమగ్ర ప్రతిపాదనల అంచనా వ్యయాలతో నివేదిక రూపొందించుకొని ఈ నెల 15వ తేదీన హాజరు కావాలని ఆయన ఆదేశించారు. సీ ప్లేన్ మరియు బోటింగ్ ఆక్టివిటీ వంటి అడ్వెంచర్ యాక్టివిటీలపై మూడు ఏజెన్సీలు స్పష్టమైన ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. అడ్వెంచర్ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అదేవిధంగా స్టాండర్డ్ ఆఫ్ ఆపరేషన్, మరియు సెక్యూరిటీ పరంగా తీసుకునే భద్రతా ప్రామాణిక చర్యల నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వపరంగా అవసరమైన భూసేకరణ, వివిధ ప్రభుత్వ శాఖల సహాయ సహకారాలతో కూడిన, కార్యాచరణ ప్రణాళికలు గూర్చి కూడా నివేదికలను పొందుపరచాలన్నారు. ఫ్రీక్ అవుట్ ఏజెన్సీ దిండిలో మూడు పాయింట్లను ఎంపిక చేసిందన్నారు. ఆత్రేయపురం శివ శంకర వాటర్ స్పోర్ట్స్ వారు ఆత్రేయపురంలో ఒక పాయింట్ను, అంతర్వేది బోటింగ్ వారు ఒక పాయింట్ను ఎంపిక చేసుకున్నారన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరి పాలనాధికారి కే.కాశీ విశ్వేశ్వరరావు, మూడు కంపెనీల ప్రతినిధులు, పర్యాటకశాఖ ప్రాంతీయ సంచాలకులు పవన్ కుమార్, జిల్లా పర్యాటక శాఖ అధికారి అన్వర్, పర్యాటక శాఖ బోటింగ్ అధికారి గంగ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 10న మెగా పేరెంట్-టీచర్ సమావేశం





### – జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ పిలుపు

**అమలాపురం, మేజర్‌న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్ టీచర్ సమావేశాన్ని ఈ నెల 10వ తేదీన అన్ని అంశాలతో సుమారు 4గంటల పాటు విజయవంతంగా నిర్వహించాలని ప్రైవేటుపాఠశాలలు, జూనియర్ కళాశాల యాజమాన్యాలకు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ప్రవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాల యాజమాన్యాలతో మెగాపేరెంట్ మీట్ గురించి అవగాహన పెంపొందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్క ప్రణాళిక, సన్నాహాలతో మెగా పేరెంట్-టీచర్ మీట్ నిర్వహించి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించడంలో భాగస్వామ్యం వహించాలని ఆయన స్పష్టం చేశారు. తల్లి దండ్రులు-ఉపాధ్యాయుల మధ్య సంబంధాలను మెరుగుపరచడం, విద్యార్థుల అభ్యసన పురోగతిని చర్చించడం, పాఠశాల కార్య క్రమాలను తెలియజేయడం విద్యార్థుల సామర్థ్యాలపై అంచనా వేసి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సౌకర్యవంతమైన, విద్యార్థులు ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులకు అనువైన వేదికను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం ప్రారంభ సమయం, ప్రసంగాలు, చర్చా సమయాలు, విరామాలు, ముగింపు అంశాలపై సమయపాలన పాటించాలన్నారు. కార్యక్రమ నిర్వహణకు వివిధ పనులను పంచుకోవడానికి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తల్లిదండ్రులకు స్వాగతం పలుకుతూ కార్యక్రమ ఉద్దేశ్యాన్ని తెలియజేయా లన్నారు. పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, విద్యా నిపుణుల ద్వారా విద్య ప్రాముఖ్యత, పాఠశాల విధానాలు, భవిష్యత్ ప్రణాళికల గురించి ప్రసంగాలు నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థి యొక్క పురోగతి, బలాలు, బలహీనతలు మరియు మెరుగుదల అంశాలపై తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల మధ్య వ్యక్తిగత చర్చలకు సమయం కేటాయించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే ప్రణాళికపై ఈ సమావేశంలో చర్చించాలన్నారు. అమ్మపేరుతో మొక్కలు నాటడం, ఆటలపోటీలు, సహపంక్తి భోజనాలు ఇలా పండుగ వాతావరణంలో సమావేశాలను నిర్వహించాలన్నారు.

10వ తేదీ ఉదయం 9 గంటలకు మెగా పేరెంట్-టీచర్ మీటింగులు ప్రారంభమవుతాయని, తల్లిదండ్రులు, ఇతర ప్రముఖలను పాఠశాలలకు ఆహ్వానిస్తారన్నారు. అక్కడ ఏర్పాటు చేసే ఓపెన్‌హౌస్ ఫొటోబూత్ వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులు ఫొటో దిగుతారు. ప్రతివిద్యార్థి తల్లిదండ్రులతో సంబంధిత క్లాస్ టీచర్ ప్రత్యేకంగా సమావేశమై పిల్లల సమగ్ర పురోగతి కార్డులు, హెల్త్‌కార్డులు అందిస్తారన్నారు. అదేసమయంలో తల్లికి వందనం పథకం, గుడ్‌టచ్, బ్యాడ్ టచ్, పాజిటివ్ పేరెంట్ మీటింగ్, మనబడి మేగజైన్ తదితర అంశాల గురించి అవగాహన కల్పించాలన్నారు. 11 గంటలకు విద్యార్థులతో వారి తల్లులకు పుష్పాలు సమర్పించి పాదాలకు నమస్కరించే కార్యక్రమం నిర్వహించి అనంతరం తల్లిపేరుతో మొక్కను విద్యార్థి నాటాలన్నారు. డ్రగ్స్, సైబర్ అవేర్‌నెస్ కార్యకమాలు నిర్వహించాలన్నారు. పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములం అవుతామంటూ సామూహిక ప్రతిజ్ఞ చేయించాలన్నారు. చివరగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యాకమిటీ ప్రతినిధులు, పూర్వవిద్యార్థులు, ఆహ్వానితులు కలసి డొక్కాసీతమ్మ మధ్యాహ్నం బడి సహపంక్తి భోజనాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ సలీం భాష, సమగ్ర శిక్ష ఏపీసి జి మమ్మీ, ఉప విద్యాశాఖ అధికారి బి.వి.ఎస్.సుబ్రహ్మణ్యం, జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి వి.సోమశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకుడు మధుసూదన్ భార్యను పరామర్శించిన ఎమ్మెల్యే శిరీష దేవి



**చింతూరు, మేజర్‌న్యూస్** : ఇటీవల అనారోగ్య కారణం వల్ల చనిపోయిన చింతూరు తెలుగుదేశం సీనియర్ నాయకుడు తివారి మధుసూదన్ రావు భార్యను మంగళవారం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ మధుసూదన్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ మధుసూదన్ రావు భార్య కు అండగా ఉంటుందని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి, జమాల్ ఖాన్, జహంగీర్, ఆసిఫ్, శ్రీరామ్ రెడ్డి, కట్ట శంకర్, సురేష్ చౌదరి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి





### – ఐటీడీఏ పివో కట్టా సింహాచలం

**రంపచోడవరం, మేజర్‌న్యూస్** : ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో మంగళవారం ఏడు మండలాల ప్రైమరీ సెక్టర్ అధికారులతో ఐటీడీఏ పివో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ ఏడు మండలాల్లో 90 శాతం సబ్సిడీతో 550 క్వింటాళ్లు వరి విత్తనాలు గిరిజన రైతులకు పంపిణీ జరుగుతుందన్నారు. గ్రామంలో కోతుల నివారణ కొరకు పైలెట్ ప్రాజెక్టుగా 50 ఎకరాల బయో పెంచింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గిరిజన రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు ఏర్పాటు చేయుటకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకంలో ఎవరి పేర్లైనా జాబితాలో లేని ఎడల సంబంధిత రైతు సేవా కేంద్రంలో ఆధార్ కార్డ్, పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలు తీసుకొని ఈ నెల 13వ తేదీ లోపు పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. జీడి మామిడి తోటల అభివృద్ధికి గిరిజన రైతులకు ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ గిరిజన రైతులకు చెందిన భూముల్లో మట్టి నమూనాలు సేకరించి టెస్టులు చేయాలన్నారు. పశుసంవర్ధక ద్వారా ఏ పథకాలు అమలు చేయుచున్నది, అదేవిధంగా ఉద్యానవన పంటలు ఏ విధంగా రైతులకు మేలు చేకూర్చుచున్నది శాఖల వారీగా ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, అసిస్టెంట్ డైరెక్టర్ గణేష్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు సిహెచ్.కె.వి. చౌదరి, కె.సావిత్రి, అన్ని మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, పశుసంవర్ధక శాఖ వైద్యాధికారులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్** : పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదపడతాయని ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్. వెంకట్ రామన్, మండల టిడిపి అధ్యక్షులు కూసం పూడి రామకృష్ణంరాజు లు అన్నారు. మంగళవారం ఉపాధి హామీ పథకం ద్వారా రైతుల పొలాల్లో పూలు మరియు పండ్ల మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా లొల్ల గ్రామంలో పండ్ల మొక్కల పెంపకం కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం ఉండే పరిసరాలలో మొక్కలు నాటితే ఆరోగ్యకర వాతావరణం నెలకొంటుందని, ఇందుకోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాయల జగన్నాధం, కూటమి నాయకులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం



**అమలాపురం,మేజర్‌న్యూస్** : అబ్బిరెడ్డివారి వీధి శివారు కామనగరువు పంచాయతీ ఒకటవ వార్డులో ఇటీవల కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల రెండు పూరిపాకలు అగ్నిమాపక ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కుంచె శాంతమ్మ, వాసంశెట్టి పెద్దిరాజు ల ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనపై స్పందించిన అమలాపురం లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ సుధా గణపతి అధ్యక్షతన లయన్స్ క్లబ్ సభ్యులు 50 కేజీలు రైస్, కిరాణా సామాగ్రి, బట్టలు, స్టీల్ సామానులు బాధిత కుటుంబాలకి అందించారు. అదేవిధంగా అగ్నిప్రమాదం వల్ల సమీప తోటలో 20 కొబ్బరిచెట్లు దగ్ధమైన రైతుకి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు అధ్యక్షులు లయన్ రవణం వేణుగోపాల్, పూర్వపు మల్టిపుల్ కౌన్సిల్ చైర్పర్సన్ లయన్ అనిల్ కుమార్, రీజియన్ చైర్ పర్సన్ లయన్ బూరగాయల శివరామకృష్ణ, కార్యదర్శి లయన్ బెహరా వీర హనుమంతరావు, డిస్టిక్ క్వెస్ట్ కోఆర్డినేటర్ లయన్ జంపన సుమన్ వర్మ, లయన్ సుగ్గు గోపి, లయన్ పట్నాల రమణ, లయన్ చిక్కాల సతీష్, లయన్ పెనుమాల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడమాసం సందర్భంగా వాసవి అమ్మవారికి శాకాంబరి అలంకరణ



**అమలాపురం, మేజర్ న్యూస్** : మెయిన్ రోడ్‌లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ఆషాడమాసం సందర్భంగా మంగళవారం శాకాంబరి అలంకారంలో అలంకరించారు. అమ్మవారితోపాటు ఆలయ ముఖ మండపాన్ని కూడా వివిధరకాల కూరగాయలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు స్థానిక గాంధీ సెంటర్ నుండి బయలుదేరి చీర-సారేతో మెయిన్ రోడ్డు మీదుగా అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారికి సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో వందలాది మహిళలు పాల్గొనగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం రాత్రి అన్న సమారాధన జరుగనున్నది. ఆయా కార్యక్రమాలకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సంఘ అధ్యక్షుడు నంబూరి సత్యనారాయణమూర్తి, కార్యదర్శి నంబూరు నరేష్, కోశాధికారి కొమ్మూరి వేంకటాచల ప్రసాద్, ఉత్సవ కమిటీ చైర్మన్ అప్పన్న వీరన్న, కో చైర్మన్లు పచ్చిగోళ్ళ సోమరాజు, నూలు శ్రీనివాస్, ముఖ్య సలహాదారు వరదా సూరిబాబు, సింగంశెట్టి కుమార్, శ్రీకాకోలపు రాంపండు, తదితరులు వారి వారి సేవలను అందించారు.

# ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి



**చింతూరు, మేజర్ న్యూస్** : చింతూరు మండల కేంద్రంలోని మంగళవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని అలాగే రాబోవు ఎన్నికలలో రాజశేఖర్ రెడ్డి ఆశయాలు కలలు నెరవేరాలంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావలసిన అవసరం ఎంతైనా ఉందని ఉద్ఘాటించారు. అలాగే రాష్ట్రంలో అమలు చేయలేనటువంటి వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చినటువంటి కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అన్నింటిని నెరవేర్చాలని వారు కోరారు. కొత్త పెన్షన్లను మంజూరు చేయాలని, బీసీలకు 50 సంవత్సరములకే పెన్షన్ ఇస్తానని చెప్పినవిధముగా 50 సంవత్సరములు నిండిన బీసీ వాళ్ళందరికీ పెన్షన్లు ఇవ్వాలని, ఉచితముగా ప్రయాణం చేయటానికి బస్సు సౌకర్యం కల్పిస్తానని చెప్పిన విధంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని, వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న దృష్ట్యా రైతులకి ఇస్తానని చెప్పిన 20వేల రూపాయలు ఇవ్వాలని, ప్రతి మహిళకి నెలకి 1500 ఇస్తానని చెప్పిన విధంగా నెలకి 1500 చొప్పున ఇప్పటికి రావలసిన 18 వేల రూపాయలు ఇవ్వాలని, అలాగే నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు వచ్చేదాకా ప్రతిఒక్కరికి మూడు వేల రూపాయలు ఇస్తామని చెప్పిన నిరుద్యోగ భృతిని ఇప్పటికీ 12 నెలలకి రావలసిన 36 వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఇన్ని హామీలు ఇప్పటికైనా ప్రజలని మోసం చేయకుండా మీ మీద పెట్టుకున్న ప్రజల నమ్మకాల్ని వమ్ము చేయకుండా ఇస్తానన్నటువంటి పథకాలన్నీ ఇవ్వవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వై.రామలింగారెడ్డి, ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీ మేడేపల్లి సుధాకర్, ఎంపీటీసీ సున్నం నాగరాజు, కోఆప్షన్ మెంబర్ ఎండి. జి క్రియా , సర్పంచ్ లు కారం కన్నారావు, అగరం సుబ్బలక్ష్మి, కాకా అరుణ కుమారి, కుంజ తిరుపతిరావు, నాయకులు కోట్ల కృష్ణ, ఎస్కే కాజా, యూత్ అధ్యక్షులు మడివి రాజు, మానే సత్యనారాయణ, కత్తిక నంద కిషోర్, పరాంకుశం మురళి, పాండ్రు మహేష్, కారం సాయి బాబా, మినప వెంకట్రావు, తుర్రం వెంకటేశ్వర్లు, ధర్మల విప్లవ కుమార్, జటాయి నానాజీ, కమ్మాల జయరాజు, కాక సీతారామయ్య, పోడియం రాంబాబు, బిక్షం, సూర్యనారాయణ, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, తుర్రం రాముడు, తుర్రం వీరయ్య, మయూరి నారాయణ, తుర్రం శ్రీను, దుమ్మిరి బ్రహ్మయ్య, కరీముల్లా, షహేన్షా, పండు, షరీఫ్, ఫయాజ్, పోసి బాబు, రేవు గణేష్, ప్రభు, అచ్చే గణపతి తదితరులు పాల్గొన్నారు.

# చర్మ సంరక్షణ పట్ల అవగాహన కార్యక్రమం




**కాకినాడ, మేజర్ న్యూస్** : స్థానిక గాంధీనగర్ లో ఉన్న శ్రీలాస్య వైద్యశాలలో కాకినాడ ఐడిఎ మరియు ఐఎమ్ఎ ఆధ్వర్యాన జాతీయ చర్మ సంరక్షణ దినోత్సవం సంధర్భంగా డా. త్రిమూర్తులు రాయుడు ఆధ్వర్యాన చర్మ సంరక్షణ పట్ల అవగాహన కల్పించారు. డా. అడ్డాల మాట్లాడుతూ చర్మం ఒక కవచంగా పనిచేస్తుందని, వాతావరణ మార్పులు, ఇతర పర్యావరణ ఒత్తిళ్ల నుండి మన శరీరాలను రక్షిస్తుందని, ఈ కీలకమైన రక్షణ పొర యొక్క సరైన పనితీరును నిర్వహించడం దీర్ఘకాలిక క్షీణత చర్మ వ్యాధుల సంభవాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని అన్నారు. డా. త్రిమూర్తులు రాయుడు మాట్లాడుతూ చర్మ ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం మరియు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి చర్యలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఇంటర్నేషనల్ లీగ్ ఆఫ్ డెర్మటోలాజికల్ సొసైటీస్ మరియు ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ డెర్మటాలజీ ద్వారా నిర్వహించబడుతుందని అన్నారు. సమతుల్య ఆహారం మీరు అందంగా కనిపించడానికి మరియు అనుభూతి చెందడానికి సహాయపడుతుందని పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు మరియు ప్రోటీన్లను పుష్కలంగా తినాలని, చర్మం వృద్ధాప్యానికి దారితీసే నష్టాన్ని నివారించడంలో తాజా పండ్లు మరియు కూరగాయలు ముఖ్యంగా సహాయపడతాయని, చర్మాన్ని హైడ్రేటేడ్ గా ఉంచడానికి పుష్కలంగా నీరు త్రాగాలని అన్నారు. అందంగా ఉండాలన్న తపనతో మన చుట్టుపక్కల ఉన్న రకరకాల స్పాలు, కాస్మటాలజీ పేరుతో నిర్వహిస్తున్న ఇతర ఆసుపత్రులలో వైద్యం చేయించుకుంటే చర్మం కోలుకోలేని దెబ్బ తింటుందని, ఒక్కోసారి చర్మ సంబంధ కేన్సర్లు వచ్చే అవకాశం కూడా ఉన్నదని, అందుకే ప్రజలందరూ చర్మ వ్యాధుల వైద్య నిపుణుల దగ్గరే వైద్యం చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ సభ్యులు, కాకినాడ ఐఎమ్ఎ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి





**చింతూరు, మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వం ఏడాది పాలనా పూర్తి చేసుకున్న సందర్భంగా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ మంగళవారం చింతూరులోని ఎస్టి కాలనీలో పర్యటించారు. గడప గడపకు వెళ్లి పలకరించారు. ఎస్టీ కాలనీలో కొలువు అయిన ముత్యాలమ్మ గుడి వద్ద సాంప్రదాయ బద్దంగా కొబ్బరికాయ కొట్టి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దానిలో భాగంగా ఎస్టీ కాలనీలో ఉన్న బీసీ కాలనీలో రోడ్లు బాగాలేదని ప్రజలు తెలిపారు. మరియు పోలవరం నిర్వాసితులు సమస్యలు తెలపగా సానుకూలంగా సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తాను అని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నెలకు 4000 పెన్షన్ వస్తుందో లేదో పెన్షన్ దారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్టు, అతి త్వరలో రైతు భరోసాగా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం పథకంలో భాగంగా ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి 13 వేల రూపాయలు చొప్పున జమ చేయడం జరిగిందని అన్నారు. జమ కానివారు సచివాలయంలో ఫిర్యాదు చేసిన వారందరికీ పదో తేదీ నుంచి తల్లి ఎకౌంట్లో జమ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇల్ల చిన్నారెడ్డి, జమాల్ ఖాన్, జహంగీర్, ఆసిఫ్, శీలం తమయ్య, సురేష్ చౌదరి, నరసింహారావు, కట్ట శంకర్, శ్రీరామ్ రెడ్డి, బాలకృష్ణ, సత్యవతి, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**– సిఐ శేఖర్ బాబు**



**రావులపాలెం, మేజర్ న్యూస్** : యువత మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టే దిశగా సీఐ ఎం.శేఖర్ బాబు నేతృత్వంలో పోలీసు బృందం సోమవారం రావులపాలెం మండలంలోని పలు విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో ఉన్న బడ్డి షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా పలు దుకాణాలలో నిషేధిత మత్తు పదార్థాలైన గుట్కా, సిగరెట్, పాన్ మసాలా ప్యాకెట్లు విక్రయిస్తున్నట్లు గుర్తించగా వాటిని సీజ్ చేసి సంబంధిత షాపు యజమానులపై జరిమానాలు విధించారు. విద్యాసంస్థల 100 మీటర్ల పరిధిలో ఈ పదార్థాల విక్రయాలు చట్టవిరుద్ధమని అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఐ శేఖర్ బాబు మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసలవకుండా కట్టడి చర్యలు తీసుకుంటున్నాం, మరిన్ని దాడులు జరుపుతాం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలి. ఎవ్వరైనా ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగుతాయని, ఎవరికైనా ఇలాంటి అక్రమాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారు ప్రజలను కోరారు.

## అక్రమ పిడిఎస్ బియ్యం నిల్వ గుర్తింపు

**– నిందితులపై కేసు నమోదు**



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్** : కాకినాడ రూరల్ మండలం, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దారు మరియు రెవెన్యూ సిబ్బంది కలిసి, కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామం డ్రైవర్స్ కాలనీలో గల ఒక ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 11,335 కేజీల పిడిఎస్ రైస్ బస్తాలను గుర్తించినారు, సామర్లకోట మండలం, వి.కె.రాయవరం గ్రామానికి చెందిన అమలకోట వరహాలు, తలారి వీరబాబు సదరు బియ్యంను పేద ప్రజల వద్ద నుండి కొనుగోలు చేసి, నిల్వ ఉంచినట్లు గుర్తించారు. సదరు పిడిఎస్ రైస్ బస్తాలను సీజ్ చేసి, భద్రత దృష్ట్యా ప్రభుత్వ ఎం.ఎల్.ఎస్. గోడౌన్స్ కి పంపి, సదరు ఇద్దరు ఆసాములపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ మద్రి వీరాస్వామి ఇచ్చిన ఫిర్యాదుపై ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం.వీరబాబు క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీజ్ చేసిన బియ్యం విలువ సుమారు రూ.5,27,077/- రూపాయలుగా గుర్తించడం అయినది

## గంజాయి, పొగాకు ఉత్పత్తులకు దూరం కావాలి





**రంపచోడవరం, మేజర్ న్యూస్** : యువత గంజాయి, పొగాకు, గుట్కా ఉత్పత్తులకు దూరంగా ఉండాలని రంపచోడవరం ఎస్ఐ వెంకటరావు పిలుపునిచ్చారు. పొగాకు ఉత్పత్తులు వినియోగించడం ద్వారా యువత వారి జీవితాలను నాశనం చేసుకోకుండా కాపాడుకోవాలని ఎస్సై వెంకట్రావు విజ్ఞప్తి చేసారు. రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ ప్రోగ్రాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్రావు విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకటరావు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని, ఉన్నత స్థాయికి చేరుకోవాలని పలు సూచనలు చేసారు. గంజాయి, పొగాకు వంటి మత్తు పదార్థాలను వినియోగించడం వల్ల జీవితాలు నాశనం చేసుకోవద్దని కోరారు. ఈసందర్భంగా కళాశాల సమీపంలోని దుకాణాల్లో పొగాకు సంబంధిత వస్తువులు అమ్మకాలు జరగకుండా పోలీసులు తనిఖీలు చేసారు.

# జిల్లాలో ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి.. బంగారు కుటుంబాలను దత్తత స్వీకరించి

**- ఆదర్శంగా నిలవాలి - జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి**

**- జిల్లావ్యాప్తంగా లక్ష 2వేల కుటుంబాలు గుర్తింపు**





**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని, ఆదర్శంగా నిలవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోషన్ సగిలి అన్నారు. పేదరిక నిర్మూలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పి4 కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లాలో ఒక లక్ష 2వేల కుటుంబాలను గుర్తించడం జరిగిందని, జిల్లా కలెక్టర్ సగిలి షాన్మోహన్ పేర్కొన్నారు. దీనిలో భాగంగా మంగళవారం పెద్దాపురం మండలంలోని వడ్లమూరు గ్రామంలోని సుబ్బారాయుడు పేటలో దొండపాటి ఛార్లెస్ కుటుంబాన్ని, జగ్గంపేట మండలం, కాట్రావులపల్లిలో ఏనుగులమ్మ తల్లి గుడి దగ్గర ఉన్న శాంత, నాగదుర్గ, ప్రత్తిపాడులోని మాదే రమణ కుటుంబాలను జిల్లా కలెక్టర్ అధికారులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆ కుటుంబ సభ్యులతో ఏకాంతంగా సమావేశమై వారి అవసరాలు, ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, ప్రభుత్వం నుంచి అందుతున్న ఇంటింటికి కుళాయి, విద్యుత్ కనెక్షన్, దీపం-2, రేషన్ సరుకులు, ఇతర సదుపాయాలు, సామాజిక ఫించన్ సక్రమంగా అందుతున్నదా వంటి ప్రశ్నలతో పాటు, తల్లికి వందనం, విద్యార్ధి మిత్ర కిట్లు, ఇతర సంక్షేమ పథకాల వివరాలు, గృహం, కుటుంబ సభ్యులు ఆరోగ్య పరిస్థితి, పిల్లల చదువులు, ఉపాధి అవకాశాలు, వంటి విషయాలను కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. దీనిలో భాగంగా వడ్లమూరు గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద పండ్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ షాన్మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదరికం లేని సమాజ స్థాపనే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం పి4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్ట్‌నర్‌షిప్) కార్యక్రమంను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందన్నారు. అట్టడుగు ఉన్న కుటుంబాలకు సంపన్న కుటుంబాలు సాయం అందించడమే పి4 లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు మార్గదర్శకులుగా బంగారు కుటుంబాలను దత్తత స్వీకరించే కార్యక్రమంను చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్‌గా తాను 5 బంగారు కుటుంబాలను స్వీకరించడం జరిగిందని, కలెక్టర్ తెలిపారు. సాయం చేసేవారిని మార్గదర్శిగా, సాయం పొందేవారిని బంగారు కుటుంబంగా పిలవడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో పి4 కార్యక్రమం క్రింద కాకినాడ జిల్లాలో 1.2 లక్షల బంగారు కటుంబాలను గుర్తించడం జరిగిందని, రానున్న వారం రోజులలో ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి బంగారు కుటుంబాలను స్వీకరించడం జరుగుతుందని, జిల్లాలో ఇప్పటివరకు 1710 బంగారు కుటుంబాలను మార్గదర్శులు స్వీకరించడం జరిగిందని, జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ బంగారు కుటుంబాలను సందర్శించి, రెండు-మూడు నెలల్లో వారి అవసరాలను, సమస్యలను ఎలా అధిగమించాలో, అందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. సహాయం చేయగలిగే స్థితిలో ఉన్న వ్యక్తులు మార్గదర్శకులుగా పేదరికంలో ఉన్న బంగారు కుటుంబాలకు చేదోడుగా నిలిచే ఉద్దేశ్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో ఆగష్టు 15 నాటికి ప్రతీ ఒక్క మార్గదర్శికి ఒక బంగారు కుటుంబం అనుసంధానం చేయాలనే లక్ష్యంతో పనిచేయడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ షాన్మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి, జిల్లా ప్రణాళిక అధికారి పి.త్రినాధ్, బి.సి. కార్పోరేషన్ ఇడి ఎ.శ్రీనివాస్, పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ, ఎంపిడిఓ డి.శ్రీలలిత, వివిధ శాఖల అధికారులు, ప్రజలు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం-సిఐ టీ.గణేష్



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** ఎస్పీ గడి నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు సౌత్ జోన్ డిఎస్పి భవ్య కిషోర్ ఆధ్వర్యంలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న వారి పై ధవళేశ్వరం పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. దీనిలో భాగం గా మంగళవారం ఉదయం రాజమహేంద్రవరం స్వరూప్ నగర్ కు చెందిన కనుమ రెడ్డి పవన్ కుమార్ మరియు కంబాల చెరువు చెందిన పోలేట్ సతీష్ అలియాస్ డింపులు వైజాగ్ ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ గంజాయిని కొనుగోలు చేసి సుమారు 11 కేజీల గంజాయిని విక్రయించుట గాను ధవళేశ్వరం గ్రామం శివారు ప్రాంతానికి తీసుకురాగా ధవళేశ్వరం సిఐ టీ గణేష్ మరియు వారి సిబ్బంది కలిసి అక్రమ గంజాయి తరలిస్తున్న సదరు ఇద్దరు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 11 కేజీల గంజాయిని మరియు రెండు మోటార్ సైకిల్ లు, రెండు సెల్ ఫోన్లు వెయ్యి రూపాయల నగదును స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించారు. ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ సిఐ గణేష్, ఎస్సై హరిబాబు గారిని మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# పిఠాపురంలో చేసిన అభివృద్ధిని చూసి మాట్లాడండి...




**-పవన్ కళ్యాణ్ ను విమర్శించే అర్హత వైసీపీ నేతలకు లేదు**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం నియోజవర్గానికి పవన్ కళ్యాణ్ చేసిన అభివృద్ధిని చూసి మాట్లాడాలని, పవన్ కళ్యాణ్ ను విమర్శించే అర్హత వైసీపీ నేతలకు లేదని జనసేన నేతలు అన్నారు. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... పిఠాపురం నియోజకవర్గానికి పవన్ కళ్యాణ్ ఎన్నిసార్లు వచ్చారని ప్రశ్నించే వారికి అభివృద్ధితోనే సమాధానం చెబుతామన్నారు. పిఠాపురం నియోజకవర్గాన్ని సంవత్సరకాలంలోరూ. 308 కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందని, రోడ్ల నిర్మాణం, పాఠశాలలకు ప్రహరీ నిర్మాణాలు, మౌలిక వసతులు మరియు ఇతర సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. పాడా అనే నూతన వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా ప్రజా సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. పాడా ద్వారా అందిన ప్రతి అర్జీ పవన్ కళ్యాణ్ కి చేరుతుందని, దాదాపు 10 విభాగాల పర్యవేక్షణ పిఠాపురం పై ఎల్లప్పుడూ ఉంటుందని, ప్రతి విషయం తమ అధినేత పవన్ కళ్యాణ్ కు చేరుతుందన్నారు. గత ప్రభుత్వ పాలనలలో అన్యాయాలు, అక్రమాలు చేసిన వారు నేడు సభలో సమావేశాలు ఏర్పాటు చేసి తమ నాయకుడు పవన్ కళ్యాణ్‌ని విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ... పిఠాపురం నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా పవన్ కళ్యాణ్ పని చేస్తున్నారని, అటువంటి నాయకుడిపై ఎక్కడి నుంచో వచ్చిన నేతలు ఇక్కడ మాట్లాడడం సరికాదన్నారు. ఎడమ కాలు, కుడికాలు అంటూ మాట్లాడిన నాయకుడు జనసేన పార్టీలో సీటు కోసం మంగళగిరి పార్టీ కార్యాలయం చుట్టూ తిరిగిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు మాట్లాడుతూ... పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేసిన నాయకుడు తన రాజానగరం నియోజకవర్గంలో ఓటమికి మరొకసారి బాటలు వేసుకుంటున్నట్లు గుర్తించుకోవాలని హితవు పలికారు. ఈ పాత్రికేయ సమావేశంలో పలువురు జనసేన నాయకులు పాల్గొని మాట్లాడారు.

# పేదల పెన్నిధి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి

**- గోడపర్తి సత్యప్రసాద్**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** పేదల పెన్నిధి స్వర్గీయ వై.ఎస్.రాజశేఖరరెడ్డి అని సోషల్ మీడియా కో-కన్వీనర్ గోడపర్తి సత్యప్రసాద్ అన్నారు. రాజశేఖరరెడ్డి 76వ జయంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నందిగామ గ్రామంలో మాజీ వైస్సాసీపీ మండల అధ్యక్షులు తనికొండ వాసు ఆధ్వర్యంలో వైస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు మహానేత రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అక్కడ వారికి పంచి పెట్టారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా కో కన్వీనర్ గోడపర్తి సత్యప్రసాద్ మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన కొద్దీ కాలంలోనే ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించారు అని, మానవత్వనికి ప్రతిరూపం, చిరునవ్వుకి చిరునామా రాజశేఖరరెడ్డి అని, అచ్చ తెలుగు పంచకట్టుకు వన్నె తెచ్చిన రైతు బంధువు, ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిన నాయకుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఇంగిలపు బేబీ, వైసీపీ నాయకులు చిన్న నాగయ్య, సంతోష్, రాజేష్, ముత్యాలు, సురేంద్ర, కొండయ్య, సీతయ్య, అబ్బు రమేష్, రవి, సుందా రావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ జయంతి వేడుకలు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** పట్టణంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను వైసిపి యువ నాయకులు కాకినాడ జిల్లా అధికార ప్రతినిధి సుంకర రాంబాబు, సామంతుల సూర్య కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ వద్ద ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి,వైయస్ రాజశేఖరరెడ్డి ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలు అమోఘమని, ఆరోగ్యశ్రీ, 104,108, రైతు రుణమాఫీ ఇలా పథకాలను,ఫీజు రీయింబర్స్మెంట్,అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు ప్రవేశపెట్టి పేదవాడి గుండెచప్పుడుగా మారిన వ్యక్తి వైఎస్ రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఇనగిరి ప్రసాద్,యువనాయకుడుఅలమండ నాగేంద్ర,పైల విజయ్, సామంతుల చిన్నారావు, గుమ్ములూరు వెంకటరమణ, గొల్ల నాగేశ్వరరావు, నోమ్స్ మధు, ముద్రగడ వీరేంద్ర, వానపల్లి శ్రీను, వాగు బలరాం తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రధాన రహదారి నర్సీపట్నం రోడ్ లో గల వైఎస్ఆర్ విగ్రహానికి వైసిపి నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, బదిరెడ్డి గోవిందబాబుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# టిబి వ్యాధిపై కార్మికులకు అవగాహన

**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు టిబి మూక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు ట్రీట్‌మెంట్ యూనిట్ పరిధిలో ఉన్న అపర్ణ టైల్స్ ఇండస్ట్రీలో పనిచేసే కార్మికులకు టిబి వ్యాధి సంబంధించిన లక్షణలను పరిక్షించి, టిబి వ్యాధి లక్షణాలు ఉన్నవారికి పరీక్ష నమూనాలు తీసుకోవడం జరిగింది. దీనిలో భాగంగా టిబి వ్యాధిపై కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ టిబి ఆఫీసర్ డా.ఐ.ప్రభాకర్, ఇ.ఎస్.ఐ.సి. డాక్టర్లు, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ జి.వెంకటేష్, డాట్+ సూపర్‌వైజర్ ఆర్.జగదీష్, డిస్ట్రిక్ట్‌పిపిఎంకోఆర్డినేటర్ వై.సురేష్ కుమార్, స్టాటిస్టికల్ అసిస్టెంట్ ఎన్.శేఖర్, పెద్దాపురం ట్రీట్‌మెంట్ యూనిట్ ఎస్.టి.ఎస్.రమణ, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# జూలై పదవ తేదీన మెగా పేరెంట్ మీట్



**-విద్యార్థులు, తల్లిదండ్రుల, ఉపాధ్యాయులతో సమావేశం**
**-తల్లితండ్రులు కొంత సమయం వెచ్చించి సమావేశానికి హాజరు కావాలి**
**-ప్రతి పాఠశాలలో పేరెంట్ మీట్ నిర్వహించుకుందాం**
**-జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్** : జూలై 10వ తేదీన గురువారం నిర్వహిస్తున్న విద్యార్థులు , తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు సమావేశానికి (పేరెంట్, టీచర్ మీటింగ్)తల్లితండ్రులు కొంత సమయం వెచ్చించి తప్పనిసరిగా హజరు కావాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ, గత ఏడాదిపేరెంట్ మీట్ ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. అందులో ఒక పేరెంట్ నుంచి అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ సారి నిర్వహిస్తున్న పేరెంట్ మీట్ సందర్భంగా మరికొందరీ తల్లితండ్రుల, సంరక్షకుల అభిప్రాయాల్ని వెల్లడించే అవకాశం కల్పిస్తున్నట్లు కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. పూర్తి స్థాయిలో విజయవంతం చేయడంలో ప్రతి ఒక్క విద్యార్థి తల్లితండ్రులు , వారి సంరక్షులు హాజరై విలువైన సూచనలు సలహాలు ఇచ్చి మరింత మెరుగైన ఫలితాలు సాధించడం దిశలో భాగస్వామ్యం కావాలని పిలుపు ఇచ్చారు. జిల్లాలోని 960 ప్రభుత్వ పాఠశాలల, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్, రెసిడెన్షియల్ పాఠశాలల, కాలేజీలతో పాటుగా 568 ప్రవేటు యాజమాన్యాల, సంస్థలలోని విద్యార్థుల, తల్లిదండ్రుల, ఉపాధ్యాయులతో మెగా పేరెంట్ మీట్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "ఏక్ పేడ్ మాకే నామ్" (తల్లి పేరుతో ఒక మొక్క) చిన్నారులతో మొక్కలు నాటించే కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో సేకరించిన మొక్కలను ఆయా పాఠశాలలకు పంపించే కార్యక్రమం జరుగుతున్నట్లు తెలిపారు. మెగా పేరెంట్ మీట్, మొక్కలు నాటే కార్యక్రమం సంబంధించి అవసరమైన నిధులను సర్వ శిక్ష అభియాన్ ద్వారా ఇప్పటికే ఆయా స్కూల్స్ కి విడుదల చెయ్యడం జరిగిందన్నారు. ఈ సమావేశం దృష్ట్యా మధ్యాహ్నం భోజన పథకం కింద అవసరమైన సామాగ్రి పౌర సరఫరాల శాఖ ఎమ్ ఎస్ ఎల్ పాయింట్ ద్వారా పంపించినట్లు తెలియ చేశారు. పిల్లలు ఇచ్చిన ఆహ్వానం మేరకు తప్పకుండా కొంత సమయం వెచ్చించి సమావేశానికి హాజరు కావాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి విజ్ఞప్తి చేశారు. మీ సందర్శన సమయంలో ఆయా పాఠశాలల్లో ఇంకా మెరుగైన వసతులు కల్పించడం కోసం తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు. పేరెంట్ మీట్ సమావేశం లో విద్యార్థులందరీ ప్రగతి నివేదిక తో పాటుగా వారి ఆరోగ్య పరీక్షలు పూర్తిచేసి వారి ఆరోగ్య సమాచారాన్ని పేరెంట్, టీచర్ సమావేశంలో తల్లిదండ్రులకు తెలియజేయ్యడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించుకుంటున్న ఈ మెగా పేరెంట్ మీట్ లో స్థానిక ప్రజా ప్రతినిధులు, మంత్రులు, శాసనసభ్యులు, నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు తప్పక పాల్గొనలని కోరారు. ఇది ఒక జిల్లా లేదా గ్రామ స్థాయి సమావేశంలా కాకుండా ప్రతి పాఠశాలలో పేరెంట్ మీట్ సమావేశం మీ వంతుగా పాల్గొని ప్రధానోపాధ్యాయులకు, పేరెంట్ కమిటీ సభ్యులకు తమ విలువైన సూచనలు సలహాలు ఇచ్చి పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా కృషి చేయాలని కలెక్టర్ తెలియజేశారు.

## సొంత నిధులతో రోడ్డు మరమ్మత్తులు చేయించిన ముసిరెడ్డి నాగేశ్వరరావు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** కాట్రావులపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు తన సొంత డబ్బులతో లక్ష రూపాయలు వెచ్చించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టారు. ఇటీవల పడ్డ వర్షాల కారణంగా కాట్రావులపల్లి పెట్రోల్ బంక్ వద్ద నుంచి హై స్కూల్, ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా వెళ్లే సుమారు కిలోమీటర్ పైగా పెద్ద పెద్ద గోతులతో బురదమయంగా మారడంతో గ్రామ ప్రజల వాహనదారుల సమస్యలు దృష్టిలో పెట్టుకొని ముసిరెడ్డి నాగేశ్వరరావు సేవా భావంతో సుమారు లక్ష రూపాయలు నిధులు వెచ్చించి మెటల్ వేయించి యంత్రాలతో రోడ్డుపై పెద్ద పెద్ద గోతులను పూడ్చేందుకు మరమ్మత్తు పనులు చేపట్టారు. దీంతో నాగేశ్వరరావు సేవలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## కాకరపర్రులో రంగా విగ్రహా ఆవిష్కరణ చేసిన మంత్రి దుర్గేష్, వంగవీటి రాధాకృష్ణ



**-అభినవ రాబిన్ హుడ్ వంగవీటి మోహన రంగా : మంత్రి దుర్గేష్**
**-తన చివరి శ్వాస వరకు పేదల కోసం బతికిన ప్రజా నాయకుడు స్వర్గీయ వంగవీటి మోహన రంగా**

**పెరవలి, మేజర్ న్యూస్** : వంగవీటి మోహన రంగా 78వ జయంతి వేడుకలు పురస్కరించుకొని మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా తూర్పుగోదావరి జిల్లా పెరవల్లి మండలం కాకరపర్రు గ్రామంలో కీ.శే.వంగవీటి మోహన రంగా విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ తండ్రిలాగే తనయుడు వంగవీటి రాధ రాష్ట్రస్థాయి నాయకుడుగా ఎదగాలన్నదే తన ఆకాంక్షని అన్నారు.ప్రతి సామాన్యుడికి న్యాయం జరగాలన్నదే వంగవీటి మోహన రంగా లక్ష్యమని ఆయన అడుగుజాడలల్లో మనమంతా నడవాలని మంత్రి దుర్గేష్ అన్నారు. అందరివాడిగా పేరొందిన స్వర్గీయ వంగవీటి మోహన రంగా మాదిరిగా వంగవీటి రాధ కూడా రాష్ట్రస్థాయి ప్రజా నాయకుడిగా ఎదగాలని ఆశిస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. అమరుడై 35 గడిచినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వంగవీటి మోహన రంగా 78వ జయంతి వేడుకలు పురస్కరించుకొని జులై ఏడో తేదీ సోమవారం నిడదవోలు నియోజకవర్గం కాకరపర్రు లో వంగవీటి రాధా తోపాటు మంత్రి కందుల దుర్గేష్ పాల్గొని వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రంగా సేవలను గుర్తు చేశారు. ప్రతి సామాన్యుడికి న్యాయం జరగాలన్నదే వంగవీటి మోహనరంగా లక్ష్యమన్నారు.వంగవీటి మోహనరంగా ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా ఏనాడూ పేద ప్రజలను కులాల రూపంలో చూడలేదని అన్నారు. పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తిగా కీర్తి గాంచారన్నారు. పేదలకు అండగా నిలబడి న్యాయం చేసిన నాయకుడు కాబట్టే నేటికీ గ్రామాల్లో పట్టణాల్లో ఆయన విగ్రహాలు దర్శనమిస్తున్నాయని అభివర్ణించారు. తన చివరి శ్వాస వరకు పేద ప్రజల కోసం బతికిన మహోన్నతనాయకుడు,పేదప్రజల కంట కన్నీరు రాకుండా చూసిన నాయకుడు వంగవీటి మోహన రంగా అన్నారు.అదే తమకు రాజకీయాల్లో స్ఫూర్తిగానిలిచిందన్నారు. ఆయన స్ఫూర్తితో కుల మతాల కతీతంగా అన్ని కులాల్లోని పేదలకు రక్షణ కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. పెద్దోడిని కొట్టి పేదోడికి పంచిన అభినవ రాబిన్ హుడ్ వంగవీటి మోహన రంగా అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.పార్టీలకతీతంగా వ్యక్తిగత ఇమేజ్ తో గెలిచిన నాయకుడు అని వివరించారు. పేదవాడి కంట కన్నీరు తుడవటం మీద లక్ష్యంగా పార్టీని స్థాపించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచనలు సైతం వంగవీటి మోహనరంగా ఆలోచనలకు దగ్గరగా ఉంటాయన్నారు. పేద ప్రజల కోసం పరితపించిన ఆయన విధానాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.తండ్రి వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని, తండ్రికి తగ్గ తనయుడుగా పేరొందుతూ యువత కోరుకున్న విధంగా నాయకత్వాన్ని అందిస్తున్న యువనేత వంగవీటి రాధా అని అన్నారు. పదవి అక్కర్లేదు తండ్రిలా ప్రజాసేవ చేయడమే తనకు ముఖ్యమని రాధా వ్యవహరిస్తున్న తీరు ప్రతి ఒక్కరికి ఆదర్శంఅన్నారు.మంత్రి కందుల దుర్గేష్ స్పీచ్ తో వంగవీటి అభిమానుల్లో ఉత్తేజం ఉరకలెత్తింది. ఒక సందర్భంలో రావడం మాత్రం లేట్ అవ్వచ్చు కానీ రావడం పక్కా అన్న మాటకు అభిమానం ఉప్పొంగింది.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పండ్ల మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**గండేపల్లి, మేజర్ న్యూస్** : గండేపల్లి మండలం జెడ్ రాగంపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ సంయుక్తంగా నిర్వహించిన పండ్ల మొక్కలు నాటే కార్యక్రమంకి జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై పండ్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మొక్కలు నాటే మంచి కార్యక్రమం ఎనర్జీఎస్ చేపట్టడం వల్ల ఇక్కడకు వచ్చే రోగులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు మంచి ఆక్సిజన్ అందుతుందని వారి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కూడా మొక్కలు నాటాలని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, మారిశెట్టి భద్రం, అడబాల భాస్కరరావు, జాస్తి వసంత్, కందుల చిట్టిబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, యర్రంశెట్టి బాబ్జి, శిలామంతుల వీరబాబు, కందుల కొండయ్య చౌదరి, కంటే సురేంద్ర, బొండా శ్రీనుబాబు, పిలా మహేష్, డాక్టర్ ప్రణీత్, ఎండిఓ కర్రిచంద్రరావు, ఏపీవో కృష్ణంరాజు, పోకల సుబ్బారావు, ఎన్ఆర్జిఎస్ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రంపాడులో వనంబిమనం కార్యక్రమం

**-మొక్కలను శ్రద్ధగా పెంచండి -ఎంపీడీవో**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని ఎర్రంపాడు గ్రామం లో వనం బిమనం కార్యక్రమం మంగళవారం జరిగింది. దూసరపా ము గ్రామ సర్పంచ్ చీడి శివ అధ్యక్షతన ఎంపీడీవో యాదగిరేశ్వరరావు,ఏపీ ఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎర్రంపాడులో చింతల నరసింహ మూర్తి పొలంలో కొబ్బరి మొక్కలు నాటడం జరిగింది.ఉపాధి హామీ పథకం ద్వారా హార్టికల్చర్ పండ్ల తోటలలో భాగంగా అందించే మొక్కలు రైతులు శ్రద్ధగా పెంచాలని ప్రతి గ్రామపంచాయతీలో మొక్కలు నాటం జరిగిందని ఎంపీడీవో యాదగిరిశ్వర రావు అన్నారు. ప్రభుత్వం గిరిజన రైతులకు ఉచితంగా పంపిణీ చేసే పండ్ల మొక్కలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీ పెద్దిరాజు, సర్పంచ్ శివ అన్నారు. ఈ కార్యక్రమంలో జట్టు మధు, చెక్క లోవరాజు, మంతెన ముసలయ్య గ్రామ పెద్దలు వార్డు మెంబర్లు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్ఆర్ జయంతి వేడుకలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుద్దన లక్ష్మణరావు ఆధ్వర్యంలో జూలై 8వ తేదీ మంగళవారం ముక్కామల గ్రామంలో దివంగత వైస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమం ముఖ్య అతిధిగా హాజరు అయ్యి నివాళులు అర్పించిన స్టేట్ జనరల్ సెక్రటరీ శ్రీమతి అరిగెల అరుణ కుమారి మాట్లాడుతూ పేదల కోసం అయన చేసిన ప్రజా పరిపాలనే ఆయన్ని దేవుడి గా ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా చేసిందని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు మాక నాగంజినేయులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మద్దిపాటి సూర్య నారాయణ, కంఠన సోమయ్య మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.